కల్యాణం కానుంది కన్నె జానకికీ ||2|| వైభోగం రానుంది రామ చంద్రుడికి ||2||

దేవతలే దిగి రావాలి జరిగే వేడుకకీ

రావమ్మ సీతమ్మ సిగ్గు దొంతరాలో రావయ్య రామ్మయ పెళ్ళి శోభలతో

వెన్నెల్లో నడిచే మబ్బుల్లాగ వర్షంలో తడిసే సంద్రంలాగ

ఊరేగే పువ్వుల్లో చూసే చెలరేగే నవ్వుల్లో అంతా సౌందర్యమే అన్ని నీ కోసమే

వెన్నెల్లో నడిచే మబ్బుల్లాగ వర్షంలో తడిసే సంద్రంలాగ

నాలో ఎన్ని ఆశలో అలల్లా పొంగుతున్నవి నీతో ఎన్నీ చెప్పినా మరెన్నో మిగులుతున్నవి

కళ్ళల్లోనే వాలి నీలాకాశం అంత ఎలా ఒదిగిందో ఆ గగనాన్ని యేలే పున్నమి రాజు ఎదలో ఎలా వాలాడో

నక్షత్రాలన్ని ఇలా కలలయ్యి వచ్చాయి చూస్తూనే నిజమయ్యి అవి యెదటే నిలిచాయి

అణువణువు అమృతంలో తడిసింది అద్భుతంగా

వెన్నెల్లో నడిచే మబ్బుల్లాగ వర్షంలో తడిసే సంద్రంలాగ

ఇట్టే కరుగుతున్నది మహా ప్రియమైన ఈ క్షణం వెనకకు తిరగనన్నది ఎలా కాలాన్ని ఆపడం

మదిలామంటె ఈడు తీయని శృతిగా మారి ఎటో పోతుంటే

కావాలంటే చూడు ఈ ఆనందం మనతో తను వస్తుంటే

ఈ హాయి అంతా మహా భద్రంగా దాచి పాపాయి చేసి నా ప్రాణాలే పోసి

నూరేళ్ళ కానుకల్లే నీ చేతికియ్యలేనా

ఆకాశం అంతపురం అయింది నాకోసం అందిన వరమయ్యింది

రావ్వమ్మ మహరాణి ఏల్లమ్మ కాలన్ని అందీ ఈ లోకమే అంతా సౌందర్యమే

ఆకాశం అంతపురం అయింది నాకోసం అందిన వరమయ్యింది

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy